
# సహనావవతు

పంతుల జోగారావు



సత్యం చచ్చిపోయేడు.

స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న కుర్రాడు వాడు.

చెరువులో పడి చచ్చిపోయేడు.

ఈత కొడదామని వెళ్ళాట్ట.

ఈతరాక, మునిగి చనిపోయేట్ట.

స్కూలుకి శలవు ఇచ్చేశారు.

నా గుండె పిరికిగా కొట్టుకుంది.

నా మనసు వికలమై పోతోంది.

* * *

వాడి కసలు ఈత రాదుటండి."

"ఈతరాని వెధవ అసలు చెరువు కెందుకెళ్ళాడు."

పోనీ, ఎవరినయినా తోడు తీసుకుని వెళ్ళ కూడదూ?"

"ఒక్కడూ వెళ్ళి చెర్లో పడి చచ్చేడు."

"అయుష్షు తీరింది. అందుకే అలాంటి బుద్ధి పుట్టింది."

"బుద్ధి కర్మానుసారిణి అని..."

"జాతస్య మరణం ధృవమ్. కానయితే ముక్కు పచ్చలారని వయసులో పోయేడు పాపం."

"అలాటులేక్షోనపునః ప్రయాతి..."

"సర్లెండి కానీ, ఎలాగూ శలవు దొరికింది కదా, సిటింగు వేసేస్తే —"

"బజారు వెళ్ళి సామాన్లు తెచ్చుకోవాలండి."

"ఉప్పుల్లో కొత్త మేట్నీ సినిమాలే మిటో?"

నేను మాత్రం మౌనంగా నడుస్తున్నాను. భయంతో, ఆవేదనతో నా హృదయం పిడచ కట్టుకుపోతోంది. నా నరనరమూ తెలియని తొట్రుపాటుతో కంపించి పోతోంది.

సత్యం చచ్చిపోయేడు!

వాడి చావు నిజంగా ప్రమాదవశాత్తు జరిగిందేనా?

నా మనసు దహించుకు పోతోంది.

నేను...నేను మనిషిని కాను.

నాకు మానవత్వం లేదు. అమాయకుడయిన సత్యం చావుకి నేనే కారణం. ఇది నా మనసుకి తెలుసు. లోకానికి తెలీదు. ఇప్పటికే కాదు—ఎప్పటికీ తెలియదంతే.

కొన్ని రకాల చావులంతే.

అందరికీ అంతు చిక్కని విధంగా ఆకస్మికంగా, అనాయాసంగా చచ్చిపోతారు. కాని ఆ చావు వెనుక భయం కరమయిన నిజం ఒకటి ఉంటుంది.

దుర్భర సత్యం ఒకటి దాగి ఉంటుంది.

కాయం శరీరం మీగాన అలాంటి కనిపించని మచ్చ కనో!

రేపు స్కూల్ మామూలుగానే తెల్లవారుతుంది.

మామూలుగానే బడి తెరుస్తారు.

ప్రార్థన జరుగుతుంది. అది సత్యం ఆత్మ శాంతి కోసం కాదు. నిజమయిన భక్తి ఉండబట్టి కాదు. ఒడౌక అలవాటు. రొటీన్ అంతే.

రిజిస్టరు నుంచి సత్యం పేరు తొలగించబడు తుంది.

పాఠాలు మామూలుగానే జరుగుతాయి.

మేష్టర్లు పాఠాల గురించి, పే స్కేల్సు గురించి మాట్లాడుకుంటూనే ఉంటారు.

క్రమంగా సత్యం స్మృతులు తుడిచి పెట్టుక పోతాయి.

నా తల ఆలోచనలతో వేడెక్కి దిమ్మెత్తి పోయింది.

* * *

భోజనం సహించలేదు. ఏదో తిన్నాననిపించి చెయ్యి కడుక్కుని లేచిపోయేను.

ఏదేమని అడగలేదు జానకి. నా విర్లిప్తత తనకి అలవాటే. ఇంట్లో ఎవరి కెవరం ఏమీ పట్టు పట్టనట్టుండటం మాకు అలవాటే. కల్యాణి నావేపు అదోలా చూసి అక్కడ్నుంచి వెళ్ళిపోయింది. రామం ఇంట్లో లేడు. శివ, వెంకట్రమణలు ఆడుకోడానికి కాబోలు వీధిలోకి పరుగెత్తి పోయారు.

నిస్త్రాణగా కళ్ళు మూసుకుని మంచంమీద వాలి పోయేను.

ఇంటి పరిస్థితి రోజు రోజుకీ దిగజారి పోతోంది.

కల్యాణికి వోణిలు వేసుకునే వయసొచ్చింది. విరిగిన వోణిలతో చిక్కుచిక్కుగా అంటూ అది నా ముందు తిరుగుతూ ఉంటే నా మీగాన నాకే అస హ్యం, జాలి కలుగుతూ ఉంటాయి.

అరుంధతి పెళ్ళికి చేసిన అప్పు అలాగే ఉంది. వడ్డీలు కట్టలేక నా ప్రాణం కడ లేస్తుకు పోతూంది.


పెద్దవాడు రామం మెట్రిక్ పాసై ఆ సర్టి ఫికేట్‌తో ఏం చెయ్యాలో తోచక దర్జీ పని నేర్చు కుంటున్నాడు.

వాడి తరవాతి వాడు శ... పోయేడు. వాడి కోసం వెతక... తలుచుకుని జానకి రోజూ ఏడుస్తూ ఉంటుంది.

పగలంతా క్షణం తీరిక లేకుండా చాకిరీ చేస్తుంది. రాత్రి చెంగు పరుచుకుని కటిక నేల మీద పడుకుని ఏడుస్తూ ఉంటుంది. ఏమిటో దాని పిచ్చి. దాని ఆరోగ్యం మరింత క్షీణించి పోవడం తప్పితే అసలా

# స్క్రీన్ చదవండి

సుప్రసిద్ధ సినిమా వార పత్రిక




మిరెకిల్ బ్యూటీ పేర్లర్,
హైదరాబాదుకు చెందిన శ్రీమతి ఫూరన్ అబ్బాస్ యిలా అంటున్నారు.

"గ్లీమ్ షాంపూతో యికి ఏ రకమైన జుట్టును గురించైనా నేను అవస్థ పడనక్కర్లేదు! మీ తరహా జుట్టుకోసమే ప్రత్యేకంగా రూపొందించబడిన రకం ఒకటి ఉంది!"

ప్రతీ గ్లీమ్ షాంపూ దానిలోని ప్రత్యేక పదార్థాల మూలంగానూ, ప్రమ్యంమైన సురగమూలంగానూ పూర్తి ఫలితాలను ఇస్తుంది. మీ జుత్తు ఏ రకానికి చెందినది అయినా, గ్లీమ్ మూలంగా దానికో కొత్త అందం సమకూరుతుంది. దాని మెంచి సుగంధం మిమ్ము అంటి పెట్టుకునే వుంటుంది—ఎంతో సౌదుప కూడా.

| గ్లీమ్ రెగ్యులర్ | గ్లీమ్ ఎగ్ | గ్లీమ్ టానిక్ |
| --- | --- | --- |

G-50A



ఇప్పుడు చవకైన 60 మి.లీ. సైజులో కూడా

గ్లీమ్ షాంపూ
ప్రఖ్యాత హెయిర్ డ్రెసర్ల మెప్పు పొందినది
Geoffrey Manners & Co. Ltd.


మొండిగా ప్రవర్తిస్తే, శ్రాంతం వాడు తిరిగొస్తాడా?

అర్ధరాత్రి వేళ మెలకువ వచ్చినప్పుడు— జానకి సన్నని ఏడుపు — ఆ నిశ్శబ్దంలో నా గుండె జలదరింపు చేస్తూ ఉంటుంది.

'జానకీ...' పిలుస్తాను అంతకుమించి ఆమెను ఎలా ఓదార్చాలో నాకు తెలీదు.

జానకి పలకదు.

కనీసం తన నేపు చూడదు.

కొంతసేపటికి ఆమె వెక్కిళ్ళు ఆగిపోతాయి.

నా గుండె దిగులుగా, భారంగా అయిపోతుంది.

ఈ జీవితం ఇరుగ్గా ఉంది.

ఈ జీవితం దుర్భరంగా ఉంది.

ఎవరినో అడిగి తెచ్చుకున్న వారపత్రికలో 'సినిమా తారలు' కట్టుకున్న అందమయిన చీరల నేపు ఆశగా ఆబగా చూస్తూ — ఒక్కోసారి పిలిచినా పలక్కుండా ఉండి పోతుంది కల్యాణి.

ఏం ఆలోచిస్తూ ఉంటుందో?

దాని మనసం నన్ను వెంటాడి వేదిరిస్తూ ఉంటుంది.

నవ్వుతూ తుళ్ళుతూ తిరగాల్సిన ఆ వయసులో —ఆ పిల్ల అంత అనాసక్తంగా నిర్లిప్తంగా ఉండడం ఎంత ఘోరం!

పెద్దవాడు ఏ రాత్రికో వచ్చి, ఇన్ని మెతుకులు కొరికి గుంచం మీగాద పడి నిద్రపోతాడు.

వాడి భవిష్యత్తు అంతేనా?

అంతేమరి. జీతాలు కడుతూ, పుస్తకాలు కొని, వేరే పూళ్ళో చదివించడం నా తలకి మించిన పని. నా మీగాద కోపం వాడు తల్లి మీద, తమ్ముళ్ళమీదా చూపిస్తూ ఉంటాడు.

శీను, వెంకట్రమణలు నేను పనిచేసే స్కూల్లోనే చదువుతున్నారు. వెంకట్రమణ జబ్బు చేసి ఒక సంవత్సరం వెనక పడ్డాడు. ఇద్దరూ ఏడో తరగతిలోకి వచ్చేరు.

ఆ తరగతికి టీచర్ని నేనే. నేను చెప్పే పాటాలు వాళ్ళు సరిగా వింటున్నట్టు కనిపించరు. సందేహం లేదు. వాళ్ళకి నా మీగాద చులకన భావం. వాళ్ళకి పాఠాలు చెప్పడం నా తరం కావడం లేదు. ఉద్యోగ రీత్యా నేని అనడం సబబు కాదు. కాని...నేను ఓడిపోతున్నాను.

పరిస్థితులకి తట్టుకోలేక దారుణంగా ఓడిపోతున్నాను.

సైన్సు పాఠం చెప్పేటప్పుడు—

"మనం పౌష్టికాహారం తీసుకోవాలి. తినేటప్పుడు బాగా నమిలి తినాలి. మన శరీరానికి విటమిన్లు అవసరం..."

పాఠం మధ్యలో ప్రశ్న వేస్తాడు శీను—

"పౌష్టికాహారం అంటే ఏమిటండీ?"

నా మెదడులో ఏదో పేగు కదిలేటున్నట్టు— ఆ ప్రశ్న సూటిగా వచ్చి నా గుండెని తాకుతుంది.

"ఎప్పుడూ ఈ పప్పుడే మెతుకులేనా?" అని ఇంటి దగ్గర వాళ్ళమ్మ మీద అలిసి, భోజనం

దగ్గర నుంచి లేచిపోతే— కోపంతో వాడి వళ్ళు పెడీల్మనిపించే వాను —

వెంక్రటపుణ జబ్బులో — వాడికి రోజూ ద్రాక్ష బత్తాయిలు ఇమ్మని డాక్టరు చెప్పినప్పుడు— 'ప్రతిరోజూ వాటిని శక్తి చాలక — ఒక్కోరోజు పళ్ళు లేవనే, సాకు చెప్పి, తప్పించుకోడానికి ప్రయత్నించిన నేను. —

వాడికేం జవాబు చెప్పగలను?

ఇక్కడ తండ్రిగా కాదు! టీచరుగానైనా వాడికేదో జవాబు చెప్పాలి కదా! నేను చెప్పేది విని— వాడు చూసే అదో విధమయిన చూపులని భరించే శక్తి నాకు లేదు గాక లేదు!

స్కూలు ఇన్స్పెక్షన్‌కి పిల్లల్ని మంచి బట్టలు వేసుకుని రమ్మని హెడ్మాస్టరు నోటీసు పంపిస్తే —ఆ నోటీసు క్లాసులో చదివి చెప్పేటప్పుడు— నా గొంతు ఎందుకో సన్నగా వణుకుతుంది. నా స్వరంలో జీర నాకే వెగటుగా, అసహ్యంగా తోస్తుంది.

నాకు తెలుసు. ఈ వృత్తి అన్ని ఉద్యోగాలవంటిదీ కాదు. ఈ వృత్తి చేపట్టిన వ్యక్తికి మనసు నిర్మలమయినదీ, పక్షపాతం లేనిదీ అయి ఉండాలి. సహనం, సమభావం అవసరం.

కాని...అవన్నీ మాటలే. ఆదర్శాలే. ఉపాధ్యాయులు కూడా మనుషులే ఈ దివాళా కోరు సమాజంలో — అది పోయే వికారపు పోకడలకూ — అది కన్పించే నైతిక పతనాభ్యుదయాలకూ — ఎంత ఉన్నత వ్యక్తిత్వమయినా లొంగిపోక తప్పదు. క్రుంగిపోక తీరదు.

ఈ రకమయిన మనస్థితిలో —

సత్యం — అర్థం లేని అసగాయు. అసహజమయిన వైషమ్యాలకు కారణమయ్యాడు.

వాడు వెనుకబడిన కులాలకు చెందినవాడు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నాడు.

నిజానికి వాడిని నేను ద్వేషించడంలో అర్థం లేదు.

వాడు పేదరికంలో పుట్టి పెరిగాడు.

వాడింట్లో దరిద్రం తాండవిస్తోంది.

కాని...కాని వాడి చదువుకి అడ్డులేదు. దీనివల్ల తిండికీ లోటులేదు. బట్టలు, పుస్తకాలు, పై పెచ్చు స్కాలర్‌షిప్స్ — అన్నీ లభిస్తున్నాయి. అగ్రకులాలకి చెందిన వాళ్ళనే కారణం వల్ల మా వెధవలకా అవకాశాలు పూజ్యం.

ఒకే తరగతిలో ఉంటూ—సత్యం కంటె దీనావస్థలో మా పిల్లలు ఉండడం నాకు భరించరాని వేదన కలిగించింది.

ఈ ఆలోచన ఎంత కుటిలమైనదో నే నెరుగుదును.

కాని — నా మనసు — నా బుద్ధిమీద, విచక్షణా జ్ఞానం మీద తిరుగుబాటు చేసింది. నేను వివేకం కోల్పోయాను. ఇది కోల్డ్‌వార్. ఈ సంఘర్షణ నన్ను రాక్షసుడ్ని చేసింది.

నా పిల్లలు తిండికీ బట్టకీ వాచి పోతున్నారు.

వాళ్ళకి పుస్తకాలు కూడా సరిగా కొనివ్వలేని స్థితి నాది.

కాని....సత్యం?

వాడి చదువుకి బాధలేదు. భవిష్యత్తుకి బెంగ లేదు. ఈ ఆలోచన నాలో ఎప్పుడు చోటుచేసుకుందో కానీ, అప్పటి నుంచి నాలో మూర్ఖమయిన కఠినత్వం ఘనీభవించి నాలో మానవత్వం హరించి వేసింది. నా పిల్లలకి నేను సమకూర్చలేక పోతున్నవన్నీ వాడికి అయాచితంగా వస్తున్నవనే ఆలోచనని భరించలేకపోయాను.

నాకు తెలీకుండానే సత్యం పట్ల ద్వేషం పెరిగింది.

వెనుకబడిన కులాలకు చెందిన పిల్లలు ఇంకా మరి కొంత మంది ఉన్నా, నాకు సత్యం మీదే ఎక్కువ ద్వేషం ఎందుకేర్పడిందో చెప్పలేను. బహుశా వాడు మా శీను కన్నా తెలివయిన వాడవే కారణం కావచ్చును.

ఏదో వంక పెట్టి సత్యాన్ని దండించడం మొదలుపెట్టాను. వాడు నన్ను చూస్తేనే జడుసుకునేలా తయారయేడు. నేను క్లాసులో అడుగుపెట్టగానే వణికిపోయేవాడు.

ఒక వికసించే పుష్పాన్ని నిర్దాక్షిణ్యంగా నలిపేస్తున్నాననే ఆలోచన కూడా నాకు రాలేదు. వాడి నలా హింసించడంలో నాకేదో తృప్తిలాంటిది కలిగేది. నా తీరని సమస్యల కది ఊరట కలిగించే చర్య అనుకుంటాను?

రాను రాను సత్యంలో చురుకుదనం నశించింది మందకొడిగా, స్తబ్దుగా తయారయేడు.

మూడు రోజుల క్రితం స్కూల్లో —

ప్రార్థన వాడు సరిగా చదవకపోవటం గమనించాను. క్లాసులో అందరి ముందూ అనరాని మాటలని దండించాను. రెండురోజుల్లో ఆ ప్రార్థన శ్లోకాలన్నీ తప్పుల్లేకుండా ఉచ్చరించగలగడం నేర్చుకోకపోతే ప్రాణం తీస్తానని భయపెట్టాను.

ఆరోజు నాకేం దెయ్యం పట్టింది?

ఏ కారణం వల్ల ప్రభుత్వం వాళ్ళకా సదుపాయాలు కలుగ జేస్తుందో — ఆ వెనుకబడినతనం వల్లనే — ఆ సంస్కార హీనత చేతనే — ఆ పెరిగిన వాతావరణ పరిస్థితుల వల్లనే— వాడి ఉచ్చారణ, భాష — లోప భూయిష్టంగా ఉండని నే నెందుకు గ్రహించలేకపోయేను?

అది సహృదయంతో అర్థం చేసుకుని సానుభూతితో సరిదిద్దవలసిన బాధ్యత నా మీద లేదూ!

నా సంస్కారం ఏ గుంటల్లో దగ్ధమైపోయింది?

నా మానవత్వం ఎప్పుడు నశించిపోయింది?

ఇంతలా రాక్షసుడి నయిపోయానేం నేను!

ఆ తరవాత సత్యం స్కూలుకి రాలేదు.

ఎవరూ ఈ విషయం అంతగా పట్టించుకోలేదు.

ఇవాళ...

పిడుగులాంటి వార్త! సత్యం చచ్చిపోయేడు.

నా మెదడు పగిలిపోతోంది. నా పాపం నన్ను పిచ్చివాడ్ని చేస్తోంది.

* * *

మరునాటి ఉదయం —

గణగణమని గంట కొట్టేరు.

పిల్లలంతా కిలకిలమంటూ స్కూలు గ్రౌండులోకి పరుగెట్టారు. టీచర్లంతా ఓ వరుసలో నించున్నాం.

ప్రార్థన మొదలయింది.

"సహనావవతు సహనౌభునక్తు
సహవీర్యం కరవావహై
తేజస్వినావధీతమస్తు
మా విద్విషావహై... సహనావయతు..." అంటూ పిల్లలంతా ముక్త కంఠంతో చదువుతున్న ఆ శాంతి పాఠం వినడానికి నాకు ధైర్యం చాలింది.కాదు.

నా ఒంట్లో ఎన్నడి వణుకు మొదలైంది, నా కళ్ళ ముందు చీకటి ఆవరిస్తోంది — ✱

79 డిసెంబర్ సంచిక
పుస్తక ప్రపంచం
వెల రూపాయి
మిమ్మల్ని ఆలోచింపజేసే 'స్వప్న' సంపాదకీయంతో.
సరికొత్త అందచందాలతో ముస్తాబై వెలువడింది!
ఇందులో – మిమ్మల్ని ఉర్రూతలూగిస్తున్న వాసిరెడ్డి సీతాదేవి సీరియల్ నవల బొమ్మరిల్లు. పి. గణపతిశాస్త్రి సీరియల్ నవల హేమపాత్ర కాక – మరో ప్రత్యేకాకర్షణ మల్లాది వెంకట కృష్ణమూర్తి నవల 'రహదారి మీద'.....
ఇంకా – వినోద ప్రహేళిక, జోక్స్, కార్టూన్స్ ——
వివరాలకు: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ - 500 003